మహాత్ముడి ఆశయసాధనకు కృషి చేద్దాం

జిల్లా వ్యాప్తంగా సోమవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గాంధీ, విగ్రహాలకు, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. మహాత్ముడి ఆశయసాధనకు కృషి చేద్దామని అన్నారు.


నర్సాపూర్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


మెదక్ మున్సిపాలిటీ: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


చిన్నశంకరంపేట(మెదక్): మల్లుపల్లిలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విగ్రహదాత అంజిరెడ్డి


కౌడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో..


నర్సాపూర్ రూరల్: బ్రాహ్మణపల్లిలో..


తూప్రాన్: మున్సిపల్ కార్యాలయంలో ..


టేక్మాల్ గాంధీభవన్‌లో..


రామాయంపేట(మెదక్): నార్సింగిలో..


చిలప్‌చెడ్(నర్సాపూర్): అంతారంలో ..


వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో..


శివ్వంపేటలో వైశ్య సంఘం నేతలు

క్లుప్తంగా

పంచాయతీ భవనం ప్రారంభం


మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో రూ: 22 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇటీవల వర్షాకాలంలో ఇళ్లు కూలిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థికసాయం, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు సాయిబాబా, ప్రకాశం, వరప్రసాద్, కృష్ణగౌడ్, పాల్గొన్నారు.

పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న సునీతారెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి మాజీ సర్పంచ్ సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

శివ్వంపేట(నర్సాపూర్):/ కౌడిపల్లి(నర్సాపూర్): ఆయా మండలాల్లోని గ్రామాల్లో సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, దుర్గేశ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అల్లాదుర్గం(మెదక్): కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి చెప్పారు. సోమవారం గడిపెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఆరు పథకాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విఠల్‌రెడ్డి, నాయకులు బాలకిషన్, మహేశ్, జైపాల్, కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రాధాన్యం


భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీపీ

వెల్దుర్తి(తూప్రాన్): అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎంపీపీ స్వరూపారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మానేపల్లిలో చేపడుతున్న బీసీ కమ్యూనిటీ హాల్, పద్మశాలి భవనం నిర్మాణాలను ఆమె పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రోడ్డుపై వంటావార్పు


ఐబీ చౌరస్తాలో రోడ్డుపైనే భోజనాలు చేస్తున్న నాయకులు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ సాధన కోసం రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ సోమవారం చిల్వెర ఐబీ చౌరస్తాలో వంటావార్పు నిర్వహించారు. 161 జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపైనే కూర్చొని భోజనం చేశారు. రెవెన్యూ డివిజన్ కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 38 రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో బ్రహ్మం, రాములు, మోహన్‌రాథోడ్, ఇందిర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం


నృత్యం చేస్తున్న చిన్నారులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని లింగంపల్లిలో వినాయక శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం చేశారు.

లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి


శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూల మాలలను వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తపస్ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, నరేందర్, సిద్దార్థ, మండల నాయకులు వెంకటేశ్, అంజనేయులు, ప్రవీణ్, రమేశ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బోర్ మోటార్ ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని సీఎం ఆర్ కాలనీలో ఎంపీపీ శ్రీనివాస్ బోర్ మోటార్‌ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు మురళి, సిద్ధిరాంరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో అభివృద్ధి శూన్యం

- మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ ఆరోపించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. సునీతారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినా.. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదన్నారు. సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడిగా చెప్పుకునే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం చేసిందేమి లేదన్నారు. నర్సాపూర్‌లో తహసీల్దార్, ఆర్డీఓతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు అనేక ఏళ్ల నుంచి లేవని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత సెంటిమెంటుతో టీఆర్‌ఎస్ మొదటిసారి అధికారంలోకి వచ్చిందని, రెండోసారి బంగారు తెలంగాణ సాధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని, ప్రస్తుతం మూడో సారి ప్రజలు నమ్మే పరిస్థితి లేనందున పార్టీ పేరును మార్చు చేసి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈసారి ప్రజలు మోసపోరని వారికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. మంత్రి కేటీఆర్, ప్రధానమంత్రిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

నవాబుపేటలో ఆగని మట్టి రవాణా


అసైన్డ్ భూమిలో మట్టి తవ్వకాలు చేసిన దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. మండలంలోని నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 309లో నుంచి జేసీబీ ద్వారా తవ్వకాలు చేస్తు ట్రాక్టర్ల ద్వారా మరో అసైన్డ్ భూమిలోకి తరలిస్తున్నారు. సోమవారం వ్యాపారులు జేసీబీతో పాటు ట్రాక్టర్లను అక్కడి నుంచి తొలగించారు. పలువురు వ్యక్తులు ఇక్కడ అసైన్డ్ భూములు కొనుగోలు చేసి, మట్టి తవ్వకాలు చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయం గురించి తహసీల్దార్ శ్రీనివాస్‌చారిని వివరణ కోరగా నవాబుపేటలో మట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రానికి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆర్థిక మంత్రి హరీశ్‌రావు వస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేశ్, తీగల శ్రీనివాస్‌గౌడ్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, ఏబీవీపీ నాయకుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలోని పోలీసులు ముందస్తుగా బీజేపీ, సీఐటీయూ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని, పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు చింతల శేఖర్, రమేశ్, పోచమ్మల శ్రీనివాస్, సతీశ్, అవినాశ్‌రెడ్డి, దయానందరెడ్డి, సీయుటీయూ జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బాలమణి, అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు మంగ, ఉన్నారు.

అపూర్వ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1984 – 85 సంవత్సరం చదువుకున్న పదో తరగతి విద్యార్థులు అందరూ కలిసి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇలా అందరూ కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

నిజాంపేటలో బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు సోమవారం బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాంలు, పార్టీ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, సర్పంచ్‌లు అనూష, బాల్‌నర్సవ్వ, ప్రీతి, చంద్రవర్ధిని, గేమ్‌సింగ్, అరుణ్‌కుమార్, కవిత, ఎంపీటీసీలు లహరిరెడ్డి, బాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

రామలింగారెడ్డి సేవలు మరువలేనివి

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. రామలింగారెడ్డి సేవలను మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, జర్నల్‌సింగ్, లక్ష్మీనారాయణ, రవి, రాజేశ్ పాల్గొన్నారు.

'గాంధీ ఆశయాలను పట్టించుకోవడం లేదు'


నార్సింగిలో సత్యాగ్రహదీక్ష చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గాంధీజీ ఆశయాలను పట్టించుకోవడం లేదని సోమవారం నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాంధీ విగ్రహం ఎదుట సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం అమ్మకాలు, బెల్ట్‌షాపులతో ప్రభుత్వం గాంధీ ఆశయాలకు తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నాయకుడు యాదగిరి యాదవ్, నార్సింగి మండల కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు స్వామి, మండల ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకరనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని వినూత్న నిరసన



మెదక్‌లో గాంధీ విగ్రహం వద్ద ఆశా వర్కర్ల నిరసన

నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేసి, పట్టణంలోని గాంధీ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): సమస్యల సాధన కోసం సమ్మె చేపడుతున్న అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు సోమవారం అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి సమస్యల వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తమ సమస్యలు తీర్చేవరకు ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సంతోష, భారతి, జ్యోతి, మంజుల, రేణుకా తో పాటు తదితరులు పాల్గొన్నారు.


కౌడిపల్లిలో..

కొనసాగుతున్న 'ఆశా'ల సమ్మె

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో గాంధీజీ విగ్రహానికి ఆశా వర్కర్లు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకురాలు స్వప్న, మంజుల, పద్మ, రాణి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఆశా సిబ్బంది గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో ఆశవర్కర్ల సమ్మె కొనసాగుతుంది. సీహెచ్‌సీ వద్ద ఆశావర్కర్లు మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి సమ్మె చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు వసంత, శ్యామల, సుగుణ, రజియ, నీరజ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్):మండలంలో గాంధీవిగ్రహానికి ఆశా వర్కర్లు వినతిపత్రం అందించారు.

సంక్షిప్త వార్తలు

◆ **బీజేపీలో చేరికలు**

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీకి చెందిన ఆయా పార్టీలకు చెందిన పలువురు సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం ఎల్లారెడ్డి గూడ గ్రామపంచాయతీ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. బూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శిగా మోహన్ కమిటీ సభ్యులుగా రాజు మమత, రాజేశ్, నవీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



◆ **బీఆర్‌ఎస్ కార్యకర్తలకే దళితబంధు..!**

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలను మాత్రమే దళితబంధు పథకానికి ఎంపిక చేస్తున్నారని పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు ఎంపిక చేయాలని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. అర్హులను ఎంపిక చేసి న్యాయం చేయాలన్నారు.

◆ **మాజీ ఎమ్మెల్యేకు నివాళి**

చేగుంట(తూప్రాన్): బీజేపీ మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డి దశదిన కర్మలో పాల్గొని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోవింద్, మండలాధ్యక్షుడు భూపాల్, ఎల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాలచందర్, రఘువీర్‌రావు, గణేశ్ ఉన్నారు.

◆ **కాంగ్రెస్ పార్టీకి వెంకట్‌రెడ్డి రాజీనామా**

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా చేగుంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మూడు దశాబ్దాలుగా పని చేసినా.. పార్టీ పట్టించుకోక పోవడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

◆ **తర్జనభర్జనలో కాంగ్రెస్ నాయకులు**

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ డీసీసీ అధ్యక్షుడి పదవికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామాతో హవేళిఘణాపూర్ మండల కార్యకర్తలు తర్జనభర్జనలో పడ్డారు. సోమవారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికి సపోర్టు చేయాలనే దానిపై క్లారిటీ ఇవ్వకపోవడంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు.

◆ **4న గజ్వేల్‌లో భారీ ర్యాలీ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఈనెల 4వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించే ముదిరాజ్‌ల సింహగర్జన ర్యాలీని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఈ సందర్భంగా 'ఆయన మాట్లాడుతూ.. చట్ట సభలో జనాభా ప్రకారం ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో యూత్ అధ్యక్షుడు సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ, సలహాదారుడు బలరాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **తోటల పెంపకానికి ప్రోత్సాహం**

జగదేవ్‌పూర్(గజ్వేల్): తోటల పెంపకానికి ప్రోత్సాహం ఇస్తున్నారని అడిషనల్ డీఆర్‌డీఏ కౌసల్యాదేవి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇటిక్యాల గ్రామ సభకు అడిషనల్ డీఆర్‌డీఏ కౌసల్యాదేవి హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలకు రాయితీపై డ్రిప్పును అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ లక్ష్మి, కార్యదర్శి సత్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **నిరుపేద కుటుంబానికి చేయూత**

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సంగుపల్లికి చెందిన బడే భాస్కర్–రజిత దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో భాస్కర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబ భారమంతా రజితపై పడింది. విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు తమ 55వ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం రూ. 3,500 విలువ చేసే నిత్యావసర సరుకులు, రూ. 11,500 నగదు, ఆర్థిక సాయం అందించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు తులసీదాస్, కోశాధికారి ఆనంద్, సభ్యులు పాల్గొన్నారు.